


## 51 కోట్ల అక్రమ లావాదేవిలపై ఫిర్యాదు చేసిన కలెక్టర్ స్పందించకపోవడం ఏమిటి

సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు మహాధర్నా

అఖిలపక్ష నాయకుల పిలుపు


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి జోగులాంబ గద్వాల నారాయణపేట

24 సోమవారం, ఆగస్టు 2026 పేజీలు:04





మహబూబ్‌నగర్ ( ప్రజా జ్యోతి బ్యూరో ): ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈ నెల 24న నిర్వహించనున్న ఆటో బంద్‌కు సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల వెన్నెముకను కాంగ్రెస్ ప్రభుత్వం విరగొట్టిందని విమర్శించారు..రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బస్సుల్లో రద్దీ పెరిగి సీట్లు దొరకక మహిళలు అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం కొత్త బస్సులను సమకూర్చకుండా పాత బస్సులనే నడుపుతోందని విమర్శించారు. భార్యకు ప్రయాణం ఉచితం అని చెప్పి భర్తపై టికెట్ భారం పెంచినట్టుగా పరిస్థితి మారిందని వ్యాఖ్యానించారు.

మిగతా 2 లో

మొదటిపేజీ తరువాయి

# ఆటో కార్మికుల వెన్నెముకను

# కాంగ్రెస్ ప్రభుత్వం విరగొట్టింది

## - ఈ నెల 24న ఆటో బంద్‌కు సహకరించాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్ ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఈ నెల 24న నిర్వహించనున్న ఆటో బంద్‌కు సంబంధించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికుల వెన్నెముకను కాంగ్రెస్ ప్రభుత్వం విరగొట్టిందని విమర్శించారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బస్సుల్లో రద్దీ పెరిగి సీట్లు దొరకక మహిళలు అవస్థలు పడుతున్నారని, ప్రభుత్వం కొత్త బస్సులను సమకూర్చకుండా పాత బస్సులనే నడుపుతోందని విమర్శించారు. భార్యకు ప్రయాణం ఉచితం అని చెప్పి భర్తపై టికెట్ భారం పెంచినట్టుగా పరిస్థితి మారిందని వ్యాఖ్యానించారు. ఉచిత బస్సు ప్రయాణం అమలుతో ఆటో కార్మికుల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతిందని ఆయన అన్నారు. వేలాది కుటుంబాలు ఆటోలపై ఆధారపడి జీవిస్తున్నాయని, ఆటోల ఈఎంఐలు చెల్లించలేక, పిల్లల చదువుల ఫీజులు కట్టలేక, కుటుంబాలను పోషించేందుకు ఆదాయం లేక అనేక మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.రైతులు, మహిళలు, ఇతర వర్గాలకు ఇచ్చినట్టుగానే ఆటో కార్మికులకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి మాట తప్పిందని ఆరోపించారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ప్రతి నెలా రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఆటో కార్మికులతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు కూడా ఆందోళన బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. హక్కుల సాధన కోసం కార్మికులు ఐక్యంగా పోరాడితే ప్రభుత్వం దిగివస్తుందని, ప్రజా ఉద్యమాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 24న నిర్వహించనున్న ఆటో బంద్‌కు ప్రజలు, అన్ని వర్గాల వారు సహకరించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కోరారు.




## ఆటో ,క్యాబ్ ,కారు ,తుఫాన్ డ్రైవర్స్ బందును విజయవంతం చేద్దాం

## సిఐటియు జిల్లా కార్యదర్శి బందమీది బలరామ్

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 23( ప్రజా జ్యోతి)**

ఆగస్టు 24 నుంచి రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ కారు ఆటో డ్రైవర్ బందును విజయవంతం చేద్దామని సిఐటియు జిల్లా బలరామ్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రానిక్ వెహికల్ ఆటోలు పరిమిషన్ ఇవ్వడం వలన ఆటో డ్రైవర్స్ తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు .ఇది నేడు హైదరాబాద్ కి పరిమితమైనప్పటికీ భవిష్యత్తులో వివిధ జిల్లాల కూడా విస్తరించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్స్ కు ఆర్టీసీ యాజమాన్యానికి ఎలక్ట్రానిక్ ఆటో అనుమతి ఇవ్వడం శరఘాతమన్నారు . ఆటో ,తుఫాను ,కారు , వ్యాన్ క్యాబ్ తదితర రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ ల సంక్షేమాన్ని కాపాడేందుకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆటో డ్రైవర్స్ కు జీవన భృతి 12 వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# 51 కోట్ల అక్రమ లావాదేవిలపై ఫిర్యాదు చేసిన కలెక్టర్ స్పందించకపోవడం ఏమిటి

## సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు మహాధర్నా అఖిలపక్ష నాయకుల పిలుపు

మొదటిపేజీ తరువాయి

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 23( ప్రజా జ్యోతి)**

నారాయణపేట జిల్లా కేంద్రంలోని చేనేత సొసైటీలలో 51 కోట్ల అక్రమ లావాదేవిలు జరిగాయయని, అవినీతికి పాల్పడుతున్నారని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిహెచ్ ప్రియాంక గారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడం ఏమిటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్, బహుజన సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు బొదిగల శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన (టిఆర్ఎస్) జిల్లా అధ్యక్షులు గవినోల శ్రీనివాస్ సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం ,రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణ మడివాల్ చేనేత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కెంచి నారాయణ డిమాండ్ చేశారు.ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలో అఖిలపక్షపరిళ నాయకులు కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యం లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు చేనేత కార్మికుల సమస్యలపై సెప్టెంబర్ 9న జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా చేయబోతున్నట్లు వారు తెలిపారు. చేనేత కార్మికుల సమస్యల పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యం నిరసిస్తూ సొసైటీ పెద్దల అక్రమ లావాదేవీల పైన విచారణ చేయాలని కోరుతూ ఈ ధర్నా జరగబోతుందని తెలిపారు. అర్హులైన చేనేత కార్మికులకు సొసైటీలలో సభ్యత్వం ఇవ్వాలని ఎన్ని సార్లు విన్నవించుకున్న సొసైటీ ని నడిపిస్తున్న అధ్యక్ష కార్యదర్శులు పట్టించుకోవడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ లావాదేవీలను తమ వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకుంటున్న అధ్యక్ష కార్యదర్శులను సొసైటీ సభ్యత్వాలనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. చేనేత సొసైటీ కార్మికుల కోసం పనిచేయాలి తప్ప కొద్దిమంది స్వార్థపర ప్రయోజన కోసం కాదన్నారు .అది ఉపయోగపడకూడదన్నారు .నేతన్న బీమా యోజన కింద ప్రభుత్వం అందజేస్తున్న ఐదు లక్షల రూపాయలు దళారీల చేతిలో పడుతున్నాయని ఆరోపించారు. ఎన్నో ఏళ్లుగా జీవనం కొనసాగిస్తున్న గాంధీనగర్ చేనేత కార్మికుల ఇళ్లకు యజమాన్యపు పక్కలు కల్పించాలన్నారు. 1961 సంవత్సరంలో గాంధీనగర్ సొసైటీ ఆధ్వర్యంలో 100 మంది చేనేత కార్మికులకు 444 గజాల చొప్పున ఇళ్ల స్థలాలు అందజేసి ఇల్లు నిర్మించి ఇచ్చారన్నారు అయితే కార్మికులకు ఇంటి యజమాన్యపు హక్కులు కల్పించకపోవడం వలన సొంత ఇంటిలోనే పరాయివారిలా జీవించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు . చేనేత కార్మికుల సమస్యలపై కలెక్టర్ గారికి విన్నవించిన పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు అందుకే అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. అంతలోపు చేనేత కార్మికుల చైతన్య ఉద్యమ కార్యక్రమము చేయనున్న మన్నారు వీధివీధిన చేనేత కార్మికులను స సమావేశపరిచి గడపగడపన నేతన్నను కలవడం జరుగుతుందన్నారు. అనంతరం చేనేత ఉద్యమ కరపత్రాన్ని అఖిలపక్షం నాయకులు విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు గుడ్సే నర్సింహ, తెలుగుదేశం పార్టీ నాయకులు రాఘవ నాయుడు ,సిపిఎం నారాయణపేట పట్టణ నాయకులు





సోఫీ బజార్ హుస్సేన్, బహుజన సమాజ్వాది పార్టీ నాయకులు అశోక్,గౌతమ్ శివ ,అజయ్ ,చేనేత కార్మిక సంఘం మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు హౌజీ తుల్జారం, చేనేత కార్మిక సంఘం పట్టణ నాయకులు యాబన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సంక్షేమ ప్రభుత్వం కాంగ్రెస్

## - సాయి నగర్ కాలనీలో స్మార్ట్ రేషన్ కార్ల పంపిణీ - తాజా మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 23**

**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా ప్రజా పాలన కొనసాగుతుందని తాజా మాజీ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ స్పష్టం చేశారు. ఆదివారం సాయి నగర్ కాలనీలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి, సంక్షేమంలో భాగంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు డీలర్లతో కలిసి స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా మాజీ తాజా కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వలేదని తీవ్ర స్థాయిలో ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా ఎంతో వేల మందికి రేషన్ కార్డు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇది ముమ్మాటికి పేద ప్రజల ప్రభుత్వమని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో కాలనీ వాసులు కౌన్సిలర్ గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఆయన కోరారు. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో డీలర్లు గార్లపాటి అశోక్, శివకుమార్ కాలనీవాసులు లబ్ధిదారులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు





# సి.ఎమ్.బి చర్చిలో ఉమెన్స్ సండే వేడుకలు

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 23 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సెంటినరీ ఎం.బి చర్చ్ లో ఆదివారం ఉమెన్స్ సండే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాద్ లోని హిత అకాడమీలో థియోలాజి ఫ్యాకల్టీ విధులు నిర్వహిస్తున్న ఎం.శాంతకుమారి ముఖ్య ప్రసంగికులుగా హాజరయ్యారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వాసులకు తల్లి అయిన శార కుమార్తెలుగా క్రైస్తవ స్త్రీలందరూ క్రీస్తుప్రేమలో,విశ్వాసంలో,భక్తిలోను అభివృద్ధి చెంది కుటుంబానికి శాంతి సమాధానంగా ఉంటూ సంఘానికి దేశానికి మార్గ నిర్దేశకులుగా ఉండాలనన్నారు. అనంతరం మహిళా కమిటీ చైర్పర్సన్ హుళదా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ స్త్రీలందరూ ఏసు ప్రభువును విశ్వాసంలో,ప్రేమలో మాదిరిగా ఉంచుకొని సంఘానికి దేశానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీ.ఎం.బి చర్చ్ ఉమెన్స్ కమిటీ సభ్యులు, సంఘస్తులు, యువకులు సుమారు 300 మంది పాల్గొన్నారు.



# నేడు నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో మంత్రుల పర్యటన

## - రూ.474.82 కోట్లతో రహదారి పనులకు శంకుస్థాపనలు

**నాగర్ కర్నూల్ ఆగస్టు 23**

**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వైద్య, ఆరోగ్య & ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహా, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సోమవారం పర్యటించనున్నారు. పర్యటనలో భాగంగా మొత్తం రూ.474.82 కోట్ల అంచనా వ్యయంతో వివిధ ప్రాంతాల్లో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ హెచ్ ఏ ఎం తొలి దశ ప్యాకేజీల కింద చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్‌లో రూ.146.71 కోట్ల అంచనా వ్యయంతో 3 హ్యామ్ రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు. ఇందులో అమ్రాబాద్ఇప్పలపల్లి రహదారి బలోపేతం, బల్మూర్‌నాగర్‌కర్నూల్ పీడబ్ల్యూడీ రహదారి విస్తరణ, అచ్చంపేటరాకొండ రహదారి విస్తరణ పనులు ఉన్నాయి.అనంతరం వనపర్తిలో కర్నెతండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. తర్వాత కొల్లాపూర్ నియోజకవర్గంలోని దావాజిపల్లిలో రూ.41.75 కోట్లతో, వీపనగండ్లలో రూ.30.01 కోట్లతో, పెద్దదగడలో రూ.45.60 కోట్లతో, చిన్నంబావిలో రూ.39 కోట్లతో చేపట్టనున్న రహదారి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.పెంట్లవెల్లి మండలంలో రూ.171.75 కోట్ల అంచనా వ్యయంతో ఏడు రహదారి అభివృద్ధి పనులకు భూమిపూజ చేయనున్నారు. పెంట్లవెల్లివనపర్తి, పెంట్లవెల్లిశ్రీరంగాపూర్, పెద్దకార్పాములఅంబట్పల్లి, రాజాపూర్ఏదుల, కొల్లాపూర్‌లింగాల, తీగలపల్లిఏదుల, షనాయిలపల్లిగౌరెడ్డిపల్లి రహదారుల విస్తరణ, బలోపేతం పనులు ఇందులో ఉన్నాయి. ఈ పనులతో ఆయా ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడి, గ్రామాలుమండల కేంద్రాలుప్రధాన పట్టణాల మధ్య రవాణా మరింత సులభతరం కానుంది.

# ఈ నెల 27న, ఉచిత కంటి చికిత్స శిబిరం

## - ఆప్తాలామిక్ అధికారి కొట్ర బాలాజీ

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 23-ప్రజా జ్యోతి**



ఆప్తాలామిక్ అధికారి కొట్ర బాలాజీ

జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ,అందత్వ నియంత్రణ సం స్థ ఆధ్వర్యంలో ఈనెల 27(గురువారం) ఉ: 9:00 నుండి 11:00 గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ ఆదివారం ఒ ప్రకటనలో తెలిపారు.ఈ శిబిరం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గదినెంబర్ 102 లో వచ్చిన రోగులకు ప్రత్యేక కంటిపరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లకు మహబూబ్ నగర్లోని ఎనుగొండ లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి ప్రత్యేక అంబులెన్స్ ద్వారా పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టువెంట తెచ్చుకోవాలన్నారు.రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు లో ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్లు తమవెంట తెచ్చు కోవాలని తెలిపారు.వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించా లన్నారు.